2 1 APR 2021 ENADU

## యానాంలో 144 సెక్షన్

**యానాం:** కరోనా ఉధృతిని అడ్డుకోవడానికి యానాంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ అమన్‌శర్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుజాగ్రత్తగా నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలు, దుకాణాలు, పనిప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలన్నారు. వివాహాలకు 100 మంది, అంత్యక్రియలకు 50 మందికి మించి పాల్గొనరాదన్నారు. పెట్రోలు బంకులు, మందుల దుకాణాలు మినహా మిగిలిన అన్ని రకాల వ్యాపారాలు ఉదయం 5 నుంచి రాత్రి 10 గంటలలోపే పనిచేయాలన్నారు. రాజీవ్ రివర్‌బీచ్‌లో ఉదయం 5 నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకే సందర్శకుల్ని అనుమతిస్తామన్నారు. ట్యాక్సీలో డ్రైవరు మినహా ముగ్గురు, ఆటోలో ఇద్దర్ని అనుమతిస్తామని, బస్సుల్లో నిల్చొని ప్రయాణించడానికి అనుమతి లేదన్నారు. కొవిడ్ నిబంధనల మేరకే ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర ప్రయివేటు సంస్థలు పనిచేయాలన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**కాకినాడ:** యానాంకి చెందిన 21 ఏళ్ల యువతి చరవాణి విషయంలో అక్కతో గొడవ పడింది. తల్లి మందలించడంతో మనస్తాపం చెంది గాజు ముక్కలను పొడిగా చేసి మంచినీటిలో వేసుకుని తాగింది. తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు సోమవారం రాత్రి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

## మరో 41 కేసులు

**యానాం:** యానాంలో 41 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు ఆరోగ్యశాఖ డీడీ కాశి సత్యనారాయణ మంగళవారం తెలిపారు. తీర గ్రామాలు దరియాలతిప్ప, గిరియాంపేట, సావిత్రినగర్‌లలో నిర్వహించిన టీకా ఉత్సవంలో 156 మంది, ప్రభుత్వాసుపత్రిలో 70 మంది వ్యాక్సిన్ వేయించుకున్నట్లు తెలిపారు. బుధవారం దొమ్మేటిపేట, ఫరంపేట, కురసాంపేట పాఠశాలల్లో టీకా ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు.

ANDHRA JYOTHI
2 1 APR 2021

## యానాంలో టీకా ఉత్సవం ప్రారంభం

యానాం, ఏప్రిల్ 20: యానాం శివారు సావిత్రినగర్‌లో టీకా ఉత్సవం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. గిరియంపేటలో 40, సావిత్రినగర్‌లో 56, దరియాలత్ిప్పలో 40, ప్రభుత్వ ఆసుపత్రిలో 70 మందికి వ్యాక్సిన్ వేశారు. పరిపాలనాధికారి అమన్ శర్మ వ్యాక్సినేషన్ సెంటర్లకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. బుధవారం దొమ్మేటిపేట, ఫరంపేట, కురసాంపేట పాఠశాలల వద్ద వ్యాక్సినేషన్ జరుగుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో యథావిధిగా టీకాలు వేస్తారని ఆయన చెప్పారు.

### యానాంలో 291 యాక్టివ్ పాజిటివ్ కేసులు

యానాంలో బుధవారం 41మందికి కొవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. దీంతో కేసుల సంఖ్య 2,529కు చేరుకుంది. 291 కేసులు యాక్టివ్‌లో ఉన్నాయి.

SAKSHI

2 1 APR 2021

## 39 పాజిటివ్ కేసులు

యానాం: నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల్లో మంగళవారం 39 కరోనా కేసులు నమోదైనట్లు జీజీహెచ్ డీడీ కె.సత్యనారాయణ తెలిపారు. కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా అవసరమైతే తప్ప బయటకు రావద్దని, తప్పనిసరైతే మాస్క్ ధరించి రావాలని కోరారు.

## మాస్క్ ధరిస్తేనే మద్యం

యానాం: మాస్క్ ధరించిన వారికే మద్యం విక్రయించాలని మంగళవారం పుదుచ్చేరి ఎక్సైజ్‌శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు కరోనా ట్యాక్స్ ఉండేదని దానిని ఇటీవలి తొలగించడంతో ఇతర ప్రాంతాల నుంచి మద్యం కొనుగోలుకు వినియోగదారులు ఎక్కువగా వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మాస్క్ ధరిస్తేనే విక్రయించాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సుధాకర్ లిక్కర్ డీలర్లు, రిటైలర్లకు ఆదేశించారు.

## వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన ఆర్‌ఏఓ

యానాం:- నియోజకవర్గంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఎల్జీ తమిళిసై సౌందరాజన్ ఆదేశాల మేరకు నాలుగు రోజుల పాటు వ్యాక్సినేషన్ ఉత్సవ్‌ను ప్రారంభించినట్లు ఆర్‌ఏఓ అమన్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం వ్యాక్సినేషన్ సెంటర్లను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ ఉత్సవ్ ఈనెల 23 వరకూ కొనసాగుతుందని, 45 సంవత్సరాల పైబడిన వారు ఆధార్‌కార్డు తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. బుధవారం జీజీహెచ్, దొమ్మేటిపేట ప్రైమరీస్కూల్, పరంపేట, హైస్కూల్, కురసాంపేట ప్రైమరీ స్కూల్‌లో వ్యాక్సిన్ వేస్తారన్నారు.

Indian Express 21 APR 2021

# Night curfew extended by two hours

EXPRESS NEWS SERVICE
@ Kakinada

IN view of the surge in Covid-19 positive cases, Yanam government administrative officer Aman Sharma on Monday increased the night curfew timings from five to seven hours.

Revealing the details, he said night curfew imposed from many days from 12 midnight to 5 am, will now be imposed from 10 pm. The night curfew will continue until coronavirus comes under control in Yanam.

He informed that 35 to 40 Covid-19 positive cases are being reported daily in Yanam. Though CAB is strictly followed at functions and in shopping malls, however, Aman Sharma has ordered all shops, bars, restaurants to shut by 10 pm everyday until the Covid-19 positive cases are controlled. Sharma said that small shops and supply of food supply from hotels should close by 8 pm. Mini stadium in Yanam has been closed in a bid to prevent public gatherings.

Tika Utsav, he informed, will be held in all health institutions for three days from Tuesday. He added that 12 teams have been constituted to monitor the Covid-19 patients under home isolation.

JANASPANDANA

21 APR 2021

## కనేకాలపేట కోదండ రామస్వామి
# నవమి ఉత్సవాలు

యానం, ఏప్రిల్ 20 (జనస్పందన విలేకరి) స్థానిక కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గం మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు ఈ కోదండ రామస్వామి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. శ్రీరామనవమి రోజున స్వామివారి కళ్యాణం జరుపుబడునని ప్రత్యేక అలంకరణలో స్వామి వారు నాలుగు రోజుల పాటు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి యానం మరియు పరిసర ప్రాంత భక్తుల ఈ ఉత్సావాల్లో పాల్గొనాలని కోరారు.



# యానంలో గణనీయంగా పెరుగుతున్న కరోనా
## మాస్క్ లేకుండా బయటకు వస్తే ఫైన్‌లు

యానం, ఏప్రిల్ 20 (జనస్పందన విలేకరి) కేంద్రపాలిత ప్రాంతం నియోజకవర్గంలో పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భయాందోళనతో యానం ప్రజలు ఉన్నారు. అధికారులు రాత్రి 10గంటల నుండి ఉదయం 5గంటల వరకు కర్ఫ్యూ నేటి నుండి అమలులోకి వచ్చింది. ప్రజలు ఎవరూ విచ్చలవిడిగా బయటకు తిరగవద్దని, మాస్క్ లేకుండా బయటకు రావద్దని ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేసారు.